
# అపరంజిబొమ్మ

## తమ్మిశెట్టి భుజంగరావు



'బొమ్మన క్లాత్ మందిర్' ఆగస్టు 15 సందర్భముగా రంగు రంగుల విద్యుద్దీపాల అలంకరణతో సంతరించుకున్న సరిక్రొత్త అందాల నిగారింపులతో వస్త్ర ప్రపంచం కళ్ళు చెదిరేలా కీర్తి కిరీటాన్ని శిరస్సున ధరించిన 'మిస్ వస్త్ర ప్రపంచ సుందరి'గా ధగధగ మెరిసిపోతూ భూతల వస్త్ర స్వర్గంలా భాసిల్లుతూ కన్నుల పండుగ చేస్తోంది.

షోరూమ్‌ను బయటి నుండే తిలకిస్తూ సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలుతూ తమను తాము మర్చిపోతున్న జనాల వల్ల ఆగిపోయిన ట్రాఫిక్ జామ్‌లో ఉన్న విజయ్‌కు షాపు నుండి హొయలొలికిస్తూ వచ్చే సుందరాంగుల్ని చూస్తుంటే మతిపోతోంది.

జీవితంలో ఎప్పుడూ చీరకొని ఎరుగని విజయ్ తన మరదలు కమ్ కాబోయే బెటర్‌హాఫ్ ప్రియ "నీ సెలక్షన్ ఎలా ఉంటుందో చూస్తాను. నా బర్త్‌డేకి ఓ మంచి చీర 'బొమ్మన' కెళ్ళి కొని తెచ్చివ్వవూ బావా!" అంటూ గోముగా అడిగేసరికి కాదనలేక చీరల వివరాలు అడక్కుండానే ఉన్న పళంగా బయలుదేరి వచ్చేశాడు.

తీరా ఇక్కడ రద్దీని చూసి కంగారుపడి వేరే షాపులో చీర కొందామనుకున్న విజయ్ - 'బొమ్మన'లో మాత్రమే కొనమని తన ప్రియ పర్టిక్యులర్‌గా చెప్పిన విషయం గుర్తొచ్చి ఆగిపోయాడు.

ఎలాగైతేనేమి కష్టం మీద షాపులో కెళ్ళిన విజయ్ 'బొమ్మన'లో అటు ఇటు బుట్ట బొమ్మల్లా తిరిగే అందాల భామల్ని చూస్తూ బొమ్మలా నిల్చుండిపోయి, తననిక్కడకు పంపించిన ప్రియకు మనస్సులో కృతజ్ఞతలు చెప్పుకోకుండా ఉండలేకపోయాడు.


అమ్మాయిలు కట్టిన చీరల్ని చూస్తున్నాడు. చీరల్ని కట్టిన అమ్మాయిల్ని చూస్తున్నాడు. అమ్మాయి కట్టిన ప్రతి చీర తనకు నచ్చుతోంది. చీరలో ఉన్న ప్రతి అమ్మాయి నచ్చుతోంది. ఎందుకనో? అమ్మాయి అందం వల్ల చీరకు అందమొచ్చిందో లేక చీర తీరువల్ల అమ్మాయి అందం ద్విగుణీకృతమౌతోందో...ఏమో! అంతా పజిల్‌గా ఉంది విజయ్‌కు.

ఇంతలో అతని ప్రక్కనుండే, షోరూంలోకి ఒంటరిగా వస్తూ అతని కళ్ళ ముందు మెరిసిందో మెరుపుతీగ. ఏ పంజాబీ డ్రస్సు కోసమో లేక సల్వార్‌కమీజు కోసమో ఆమె మేడమీది రెడీమేడ్ పేలస్ వైపు వెళ్తుందనుకున్నాడు. కాని ఆమె తిన్నగా చీరల విభాగం వైపు వెళ్ళడం చూసి తనూ అటు వెళ్తూ మనస్సులో ఆ మెరుపుతీగ గురించి అనుకోకుండా ఉండలేకపోయాడు.

"బొమ్మన'లో, అపరంజిబొమ్మ!'

ఆమె షోకేసుల్లోనుండి ఏవేవో చీరల్ని సేల్స్‌గాళ్ చేత తీయించి చూస్తుంటే కావాలనే ఆమె ప్రక్కన నిలబడి 'చీరల సెలక్షన్' పేరుతో ఆమెనే చూస్తుండిపోయాడు విజయ్.

ఆమె కదులుతుంటే చాలు కాంతులీనే మేని విరుపులు... ఆమె మాట్లాడుతుంటే చాలు అమృతం చిలికే అధరాల చప్పుళ్ళు... ఆమె కనురెప్పల్ని కదిలిస్తే చాలు కట్టిపడేసే కాటుక కళ్ళ చూపులు.... ఆమె నవ్వుతుంటే చాలు మరులుగొలిపే అందాల చెక్కిళ్ళు... అతడ్ని వివశుడ్ని చేశాయేమో సేల్స్‌గాళ్ తీస్తున్న చీరల్ని చూడకుండా మెరుపు తీగను, ఆమె కట్టిన చీరలు గమనిస్తున్నాడు విజయ్.



### అమితాబ్ గెడ్డం రహస్యం

బిగ్ బి అమితాబ్ గెడ్డం పెంచడానికి కారణం ఏమిటో తెలుసుకోవాలనుకుంటున్నారా? మరేంలేదండీ అమితాబ్‌కు గెడ్డం పెంచుకోవడం వలన అదృష్టం కలిసి వచ్చిందని, ఆయన యాక్ట్ చేసిన చిత్రాలు హిట్ అవ్వడమేకాక, అమితాబ్‌కి ఉన్న అప్పులు సైతం తీరిపొయ్యాయి. దీనితో అమితాబ్‌కు గెడ్డం తీసెయ్యాలంటే భయంగా ఉంది. జ్యోతిష్యుడి సలహాపై అమితాబ్ గెడ్డం పెంచుతున్నాడని, ఆయన విజయపరంపర కొనసాగుతున్నంతవరకూ, అది అలాగే ఉంటుందని బాలీవుడ్ వర్గాల భోగట్టా. (గెడ్డంలో ఇంత సీనుందా!)

"ఆ చీర మీకు అంత బాగా నచ్చిందాండా?" సడన్‌గా అడిగింది సేల్స్‌గాళ్ ముసిముసిగా నవ్వుతూ మెరుపు తీగ ధరించిన చీర వైపు చూస్తున్న విజయ్‌ను ఉద్దేశిస్తూ.

"అవునండి! అటువంటి చీరగాని ఉంటే ఇవ్వండి!" అన్నాడు సిగ్గుపడిపోతూ ఆమె డబుల్ మీనింగు డైలాగ్ గాని పేల్చిందేమోననే అనుమానంతో.

"సారీ అండి! ఆ చీర పాలకొల్లులో కొన్నది కాదనుకుంటాను" అంది సేల్స్‌గాళ్ మెరుపుతీగను, ఆమె కట్టిన చీరను తేరిపార చూస్తూ.

ఆ మెరుపు తీగ విజయ్‌ని ఒకే ఒక క్షణం చూసి రెండే రెండు నవ్వుల పువ్వుల్ని రువ్వి మళ్ళీ తన చీరల సెలక్షన్లో పడిపోయింది.

ఆ నవ్వుల పువ్వుల ఆహ్వాదనలో అతన్కికోటి టానిక్కుల బలం వచ్చిందేమో ఆమెను చూస్తూ "ఇఫ్ యూ డోంట్ మైండ్" అంటూ క్షణమాగాడు.

ఆమె అతన్ని చూస్తూ "యస్... చెప్పండి!" అంది నవ్వుతూ.

"మీదే ఊరు?" అనబోయి ఆగి "ఆ చీర ఏ షాపులో కొన్నారో కాస్తంత చెప్తారా?" అడిగాడు ఎంతో మర్యాదగా.

"లాస్ట్ వీక్.. ఇక్కడే కొన్నానండి!" అంది సుతారంగా నవ్వుతూ.

ఆమె నవ్వినప్పుడు విల్లులా వంగిన అధరాల మధ్య తళుక్కున మెరిసిన ఆమె అందమైన పలువరుస అతని వరసనే మార్చేసింది కాబోలు - అంతవరకు అతని మనోఫలకం మీద ముద్రించబడి మనస్సు మీట నొక్కితే చాలు కళ్ళముందు సాక్షాత్కరించే మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా, మిస్ ఆసియా పసిఫిక్ దియామిర్జా, మిస్ యూనివర్స్ లారాదత్త అదృశ్యమైపోయారు. కాదు.. అతనే వాళ్ళను తన మనోఫలకం మీంచి శాశ్వతంగా తొలగించేసి ఆస్థానంలో 'బొమ్మన సుందరి' గా కిరీట ధారణ చేసి మరీ ఆ మెరుపు తీగను తన మనోఫలకం మీద ముద్రించేసుకున్నాడు కలర్‌ఫుల్‌గా.

సేల్స్‌గాళ్ విజయ్‌ను నొచ్చుకున్నట్లు చూస్తూనే "మా షాపులోకొచ్చే ఏ లేటెస్టు చీరైనా క్షణాల్లో అమ్ముడయిపోతుందండి మరి!" అంది ఎంతో గొప్పగా ఏదో గుర్తొచ్చి మళ్ళీ వెంటనే "ఉండండి.. గంటక్రితమే పార్శిల్ విప్పిన చీరలున్నాయి... తీసుకొస్తాను!" అంటూ అక్కడ్నుంచి మరో చోటుకు వెళ్ళిపోయింది సేల్స్‌గాళ్.

"వీళ్ళకింత ఓపికెక్కడ్నుంచి వస్తుందో... మనల్ని ఆకట్టుకోవాలనా? లేక వాళ్ళ బాస్ మెప్పు పొందాలనా?" తనలో తాను అనుకున్నట్లు 'మనల్ని' అన్న దాన్ని కాస్త గట్టిగా ఉచ్చరించి మెరుపు తీగను చూస్తూ అన్నాడు.

విజయ్ మాటలకి ఆమె ముఖంలో కన్పించిన చిరుదరహాసం అతనిలోని మాటకారి తనానికి మరింత ఊపిరి పోసిందేమో ఆమెతో ఎలాగైనా పరిచయం పెంచుకోవాలనే తపనతో సేల్స్‌గాళ్ అక్కడ్నించి వెళ్ళిపోవడమే సావకాశంగా భావించిన విజయ్ ఆమెతో మాటలు కలిపాడు జాగ్రత్తగా.

"నాకు చీరల సెలక్షన్ అంతగా తెలియదండి! మీరు కట్టుకున్న చీర ఎక్స్‌లెంట్‌గా ఉందండి" అంటూ ఆమె ముఖంలోని రియాక్షన్ గమనిస్తూ "మీరు శ్రమనుకోకపోతే మా మరదలు కోసం నాకోమంచి చీర సెలెక్టు చేసి పెట్టరూ!" ప్రాధేయపూర్వకంగా చూస్తూ అడిగాడు.

వాళ్ళకు కాస్త దూరంలో ముగ్గురు కాలేజీ అమ్మాయిలు వాళ్ళిద్దర్నీ చూస్తూ "లవ్లీ కపుల్" అంటుంటే ఆ మాటలు విన్న మెరుపుతీగ సిగ్గుపడ్తూ చీరల్ని చూస్తుంటే ఆమెనే చూస్తుండిపోయాడు విజయ్.

క్షణం తర్వాత అడిగింది విజయ్‌ను. "మీ మరదలు ఏ రంగులో ఉంటారు?" అని.

"సేమ్ యాజ్ యు"

"వా... వ్వాట్?"

"అవునండి! మీలా తెల్లగాఉండి అందంగా నవ్వుతుంటుంది. మీలా చక్కగా ఉండి ఎంచక్కా మాట్లాడుతుంటుంది... మీలా.."

"ఆపండాపండి!" అంటూ ఆమె ముసిముసిగా నవ్వుకుంటూ చీరల సెలక్షన్లో పడిపోయింది.

తననే తదేకంగా చూస్తున్న అతడ్ని క్రీగంట చూస్తూ "మీపేరు?" అడిగింది ఆమె మెల్లగా.


తన పేరుతోపాటు ఆమె అడక్కుండానే తనేమి ఉద్యోగం చేస్తున్నాడో కూడా చెప్పేశాడు.


"అరె!.... ఆశ్చర్యంగా ఉందే?" సడన్‌గా అందామె.

"ఎందుకనండి?"

"నా పేరు విజయ. ఇద్దరి పేర్లు చక్కగా కుదిరాయి" అంటూ అతన్ని ఆశ్చర్యంగా చూస్తూ కళ్ళు టపటపలాడిస్తూ చిలిపిగా నవ్వింది.

"అవునండి... ఇందాక ఆ అమ్మాయిలన్నట్లు మన పేర్లు కూడా" అంటూ ఆమె చిరుకోపంతో తననే చూడ్డం గమనించి ఆగిపోయాడు.





**దెబ్బతిన్న వెంకటేష్ ఇమేజ్**

వాసు చిత్రంతో వెంకటేష్ ఇమేజ్‌కి డేమేజ్ ఏర్పడింది. ఈ సినిమాలో వెంకటేష్ నటన అసలు బాగుండలేదని అతని అభిమానులంటున్నారు. పిల్లిగడ్డం, టట్టూస్ పెట్టుకుని చాలా అసహ్యంగా ఉన్నాడని, సాఫ్ట్ రోల్స్‌లో కనిపించే వెంకటేష్‌ను ఇలా చూడలేకుండా ఉన్నామని అంటున్నారు. గృహిణులు, కాలేజీ విద్యార్థినులు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. వెంకటేష్ తన పంథాను మార్చుకోకపోనట్లయితే ఇండస్ట్రీ నుండి తప్పుకోవలసి వచ్చే ప్రమాదం కనిపిస్తోంది! (ఇక ముందైనా జాగ్రత్తపడు వెంకీ!)

"ఈ చీర మీ మరదలికి చాలా బావుంటుందండి!" అని ఓ చీరను తన భుజం మీద పైటలా వేసి చూపించింది.

"సో బ్యూటీఫుల్!" అన్నాడు సడన్‌గా విజయ్.

"నేనాండి?" అడిగిందామె నవ్వుతూ అల్లరిగా.

"అవునండి!" అనేసి నాలుక్కర్చుకుని "అదేనండి... అదేంటోగాని... మీ వల్ల ఆ చీరకే అందమొచ్చింది" అన్నాడు ఆమె కళ్ళలోకి చూస్తూ.

"ఆర్ యు ష్యూర్?" అడిగిందామె అతన్నే సూటిగా చూస్తూ.

"డేమ్ ష్యూర్!" అన్నాడు ధైర్యంగా

"మీకంతగా నచ్చితే ఉంచేసుకుంటే పోలా?" అంటూ క్షణమాగి అతని ముఖంలో సెకన్లో మారిన సెవెన్ కలర్స్‌ని గమనించి మళ్ళీ వెంటనే "అదేనండి! మీకంతగా నచ్చిన ఆ చీరను మన స్నేహానికి గుర్తుగా నేనే ఉంచుకుంటాన్లెండి. మీ మరదల్కి మరో మంచి చీర సెలెక్టు చేసి పెడ్తాను" అంటూ ఆమె వానిటీ బాగ్‌లోంచి డబ్బు తీసివ్వబోతుండగా విజయ్ వారించి "ఉంచండి! ఆ చీర మీకు నేనిచ్చే గిఫ్టు అనుకోండి!" అన్నాడు.

"ఇంత ఖరీదైన చీర ఫ్రీ గిఫ్టా?" అంటూ ఆమె ఆశ్చర్యపోతూ మళ్ళీ వెంటనే "బొమ్మన వాళ్ళకంటే మీరే బెటరండి" గడుసుగా డబ్బును తిరిగి వానిటీ బాగ్‌లో పెడ్తూ.

"ఎందుకనండి?" అడిగాడు విజయ్ తెల్లబోతూ.

"వాళ్ళైతే వ్యాపారం పెంచుకోవడం కోసం ఏ ఫ్రీ గిఫ్టు కూపన్లో ఇస్తుంటారు. మీరేమో వ్యవహారం చక్కబెట్టుకోవడం కోసం... అదేనండి... స్నేహం పెంచుకోవడం కోసం ఏకంగా "ఫ్రీ" గిఫ్టే ఇచ్చేస్తున్నారు" నవ్వేస్తూ అందామె.

తన లైన్లోకి ఆమె వస్తోందో లేక ఆమె లైన్లోకి తనే వెళ్తున్నాడో అర్థంగాక మొత్తం మీద 'ఇద్దరి లైను ఒకటేలే' అనుకుంటూ కళ్ళతోనే గుసగుసగా ఆమెతో ఏదో చెప్పబోతుండగా రకరకాల చీరల్తో అక్కడికొచ్చింది సేల్స్‌గాళ్.

కొన్ని చీరల్ని వాళ్ళకు చూపిస్తూ "ఇదేమో చీకో ఫాన్సీ చీరైతే అదేమో రసగుల్లా ఫాన్సీ చీరండి! ఇది మాత్రం జరీ బోర్డరు క్రేప్ అండి. అది క్రేప్ రిచ్ ఫల్ అండి... ఇకపోతే ఇదేమో ఆర్.ఆర్ వర్కు చీర. అదేమో జకార్డ్ పుట చీరండి" అంటూ చదివేస్తుంటే గుడ్లప్పగించి చూస్తున్న విజయ్‌ని గమనించి నవ్వుకుంటూ "అవేమీ వద్దు గాని... ఆ సాఫ్టు సిల్కు చీర చూపించండి!" అంది విజయ - ఆ సేల్స్‌గాళ్ తెచ్చిన చీరల్లోనే ఓ చీరను చూపిస్తూ.

ఆ సాఫ్టు సిల్కు చీరను భుజం మీద వేస్కుని చూసి సంతృప్తితో తలూపి వెంటనే పాక్ చేయించింది.

'బొమ్మన'లోకి చీరలకోసం వేరు వేరుగా వచ్చిన ఆ ఇద్దరూ రెండు చీరల్తో జోక్స్ కట్ చేసుకుంటూ జంటగా వెళ్తుంటే ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టి బొమ్మలా చూస్తూండిపోయింది 'బొమ్మన'లోని సేల్స్‌గాళ్.

✻ ✻ ✻

"బావా! నీ సెలెక్షన్ అదిరిందనుకో.... ఇంకెప్పుడూ నేనే చీర కొనుక్కోను!" తన బావ విజయ్ తెచ్చిన చీరను మురిపెంగా చూస్తూ అంది ప్రియ.

"అంటే... ఎప్పుడూ... ఇలాగే నైటీలో ఉంటావా?" అడిగాడు విజయ్ నైటీలో ఉన్న తన మరదల్ని కొంటెగా చూసి కన్ను గీటుతూ.

"ఛీ! పో భావా! మన పెళ్ళయ్యాక నువ్వు సెలెక్టు చేసి తెచ్చిన చీరల్నే కట్టుకుంటాను. అన్నట్టు రాత్రి నువ్వు చీర తెచ్చిచ్చి వెళ్ళిపోయాక ఆ చీరను మా ఫ్రెండ్సుకు చూపిస్తే ఏవన్నారో తెలుసా?" అడిగింది గొప్పగా.

మనస్సులో ఏదో కలుక్కుమన్నా మంచి చీర సెలెక్టు చేసి పెట్టి సమయానికి గండం గట్టెక్కించినందుకు 'విజయ'కు మనస్సులోనే కృతజ్ఞతలు చెప్పుకుంటూ "ఏమన్నారు?" అడిగాడు ఆమెనే చూస్తూ.

"నీమీద మీ బావకు ఎంత ప్రేమ లేకపోతే అంత మంచి చీర తెస్తారు!" అంటూ నన్నేడిపిస్తూ నిన్ను ఆకాశానికి ఎత్తేశారనుకో..!" అంటూ ఆమె ఇంకా ఏదో చెప్తుంటే "నీ బావంటే ఏమనుకున్నావు?" అన్నట్టుగా ఆమె వైపు గర్వంగా చూసి ప్రక్కనే ఉన్న టేబుల్ మీదున్న చీరను చూసి డంగై పోయాడు.

ఆ చీర.... విజయకు తను గిఫ్టుగా ఇచ్చిన చీరలాంటి చీర... ఆశ్చర్యంతో ఆ చీర వైపు వెళ్తూ ప్రక్కనే ఉన్న బిల్లుని చూసి స్టన్నై పోయాడు. 'విజయ్' పేరు మీద పెయిడ్ చేసిన బిల్లు. అయితే - బిల్లులో ఉన్న ఐదొందల - అంకె ముందు జాగ్రత్తగా ఒకటి జేర్చి పదిహేనువందలుగాను 'VIJAY' అన్న అక్షరాల తర్వాత 'A' జేర్చి 'VIJAYA'గాను మార్చబడింది.

**(55వ పేజీ చూడండి)**



**గ్రేసీ ఆశ**

'లగాన్' చిత్రంతో సినిమారంగంలోకి అడుగుపెట్టిన గ్రేసీ, తెలుగులో 'సంతోషం' చిత్రం కూడా విజయవంతమవడంతో అటు బాలీవుడ్ లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ హిట్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. గ్రేసీ బాలీవుడ్‌లో కరణ్‌జోహార్, యాష్‌చోప్రా, విధూచోప్రావంటి ప్రముఖ దర్శకులతో కలిసి పనిచెయ్యాలని ఆశపడుతోంది. అందుకు తనకు అందం, అభినయం సమపాళ్ళల్లో ఉన్నాయని కూడా గ్రేసీ అంటోంది. (ఎవరి ముఖాలు వారికి బాగుంటే చాలా?)

"ఈ చీర కూడా చాలా బాగుంది కదూ?" అడిగింది ప్రియ తన బావకు ఆ చీరను చూపిస్తూ.

"అవును... అద్భుతంగా ఉంది!" అంటూ "[illegible]" అన్నట్టుగా ఆమెను చూశాడు.

"బావా! రాత్రి నువ్వెళ్ళాక... నేను మా ఫ్రెండ్సుతో మన లాన్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటుంటే మనింటి మీదుగా ఓ అమ్మాయి వెళ్తూ మా దగ్గరకొచ్చి.." క్షణం ఆగిందామె.

"ఆ.... వచ్చి?" ఆత్రుతగా అడిగాడు.

"ఆమెది అదేదో ఊరంట! పనిమీద పాలకొల్లు వచ్చి వెళ్తూ వెళ్తూ 'బొమ్మన'లో ఈ చీర కొనుక్కుని తమ ఊరు బయల్దేరబోతుండగా ఎవరో ఆమె వేనిటీ బాగ్ కొట్టేశారట. 'ఐదొందలు తగ్గిస్తాను. తీస్కోండి' అని మమ్మల్ని ప్రాధేయపడ్తుంటే డిస్కౌంటు సరుకంటే పడిచచ్చే మా ఫ్రెండు సునీత ముందుగా తను తీస్కుని ఆ తర్వాతెందుకో వద్దని నాకు అంటగట్టింది" అంటూ ఆ చీరను మురిపెంగా చూస్తూ -

"వెయ్యి రూపాయలకు ఈ చీర చాలా చీప్ కదూ బావా" అడిగింది.

"అదేంటి? ఆ చీర ఐదొందలే కదా!" టక్కున నోరు జారాడు విజయ్.

"నీకెలా తెల్సు?" ఆశ్చర్యంగా అడిగింది

# అపరంజి బొమ్మ

(52వ పేజీ తరువాయి)

ప్రియ అతని కళ్ళల్లోకి చూస్తూ.

"ముందుగా అటువంటి చీరనే సెలక్టు చేసి సేల్స్‌గాళ్‌ని అడిగితే ఐదొందలని చెప్పిందిలే" వెంటనే తను ముందన్న మాటల్ని కవరింగిచ్చాడు.

"నీకు చీరల అందాలు తెల్సినట్టుగా చీరల క్వాలిటీలు తెలియవు బావా!" ఏదో ఆలోచిస్తూ అంది.

"అంటే?" కంగారుగా అడిగాడు విజయ్.

"ఐదొందల రూపాయల ఖరీదు చేసే చీర పదిహేను వందలన్నా నమ్మేస్తావు. పదిహేనువందల చీరను ఐదొందలని చెప్పినా ఆశ్చర్యపోవు!" అమాయకంగా నవ్వుతూ ఆరిందాలా అంది.

"అవునవును!" అంటూ 500 రూ.ల చీరను 1500 రూ.లు చేసి 500 రూపాయలు రిడక్షన్ చేసి 1000 రూ.లకు తన మరదల్కి అంటగట్టిన విజయను కసిగా తిట్టాలో లేక ప్రియముందు తను తలొంచుకోకుండా అసలు విషయం దాచిపెట్టి బిల్లు మీదున్న 'VIJAY' పేరును 'VIJAYA'గా మార్చినందుకు మెచ్చుకోవాలో అర్థంగాక కాసేపలాగే ఉండిపోయాడు.

మొత్తం మీద 'విజయ' తనకెంత గొప్ప టోకరా ఇచ్చినా తన 'ఎ' జీవితానికి కళంకం లేకుండా చేసినందుకు చివరిసారిగా ఆమెకు మనస్సులోనే కృతజ్ఞతలు చెప్పుకుంటూ తన మనోఫలకం మీంచి ఆమె రూపాన్ని శాశ్వతంగా చెరిపేసి ఆ స్థానే తన మరదల్ని నిజమైన 'అపరంజిబొమ్మ'లా ముద్రించి ఇంకెవ్వరికీ అక్కడ స్థానం లేకుండా మనస్సు మీటకు శాశ్వతంగా లాక్ చేసేశాడు.

అయితే - పెళ్ళయ్యాక పెళ్ళాం కళ్ళు గప్పి పరాయి అమ్మాయిల వెంటబడే మొగుడ్ని హద్దులో పెట్టడం కన్నా పెళ్ళికి ముందుగానే 'మగాడ్ని' అదుపులో పెట్టడం తేలికని భావించి తనను 'ఆ' ఊహల్కి దూరం చేసి ఆ విషయంలో తను హద్దులు దాటకుండా రెండురోజుల్లో అమెరికా వెళ్ళి శాశ్వతంగా అక్కడే సెటిలవబోయే తన బెస్ట్ ఫ్రెండు 'విజయ' సహకారంతో చాలా తెలివిగా తనను ముద్దుగా హద్దులో పెట్టిందని తెలియని విజయ్ - తన మరదలు నుదుటిమీద ముద్దు పెట్టుకోవడం కోసం ముందుకొస్తుంటే కిల కిల నవ్వుతూ ప్రియ అక్కడే నిల్చుండిపోయింది 'అపరంజి బొమ్మ'లా.

❃

## పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికలు

ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికలో పాఠకులు పాల్గొనడానికి అవకాశం కల్పించే కొన్ని ప్రత్యేకమైన శీర్షికలను ప్రచురిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.

ఈ క్రింద పేర్కొన్న శీర్షికలలో దేనిని గురించైనా పాఠకులు తమ అనుభవాలను అరఠావు పేజీకి మించకుండా వ్రాసి పంపవచ్చును. మాకు అందిన రచనలలో ప్రచురణ యోగ్యంగా వున్నవాటిని స్వీకరించి, పంపినవారి ఫోటో చిరునామాలతో ప్రచురిస్తాము. ప్రచురించిన ప్రతి రచనకు పారితోషికం అందజేస్తాము.

### శీర్షికలు:

1. మరపురాని సంఘటన.
2. మోసపోయిన సందర్భం.
3. కథకాని కథ. (మీ అనుభవంలోని విచిత్రమైన వింత సంఘటన)
4. టెలివిజన్‌లో మీరు చూస్తున్న సీరియల్స్‌పై మీ అభిప్రాయాలు.
5. మీ ప్రాంతంలో ఏం జరుగుతోంది/జరగడంలేదు.
6. నేను చూసిన మొదటి సినిమా.
7. నాకు నచ్చిన ఉద్యోగం/వృత్తి/వ్యాపారం.
8. మా వారితో/ఆవిడతో తొలి పరిచయం.
9. మా ఇంట్లో "చిచ్చర పిడుగు" మీ ఇంట్లో పిల్లలతో జరిగిన మరువలేని అద్భుతమైన అనుభవం.

**మీ రచనలను - సంపాదకుడు, ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రిక, పోస్ట్ బ్యాగ్ నెం.399, మైలాపూర్, చెన్నయ్- 600 004. చిరునామాకు పంపగోరుతున్నాము.**

సంపాదకుడు